


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
జూన్ 21, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-





## మోదీ మొండిఘటం

ఆయనో గొప్ప నేత

అందుకే పుష్కరకాలంగా పదవిలో ఉన్నారు

ప్రధానిపై ట్రంప్ ప్రశంసల జల్లు

2లో

# హార్మూజ్ మళ్లీ మూసివేత



- లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడుల పట్ల ఇరాన్ ఆగ్రహం
- దురాక్రమణ కొనసాగితే తదుపరి
- చర్యలు తప్పవని హెచ్చరిక
- నేడు స్విట్జర్లాండ్‌లో అమెరికా--ఇరాన్ చర్చలు ప్రారంభం

దుబాయ్: లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడుల పట్ల ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇజ్రాయెల్ దుశ్చర్యను ఖండిస్తూ హార్మూజ్ జలసంధిని మళ్లీ మూసివేసినట్లు శనివారం ప్రకటించింది. అవగాహనా ఒప్పందాన్ని అమలు చేయడంలో, లెబనాన్‌పై దాడులు ఆపడంలో అమెరికా దారుణంగా విఫలమైందని ఇరాన్‌కు చెందిన జాయింట్ మిలటరీ కమాండ్ ఆగ్రహం వ్యక్తంచేసింది. ఒప్పందంలోని

- మిగతా 2వ పేజీలో

## ఒప్పందం ఉత్తదేనా?

లెబనాన్‌పై మళ్లీ ఇజ్రాయెల్ భీకర దాడులు

నబాతియే నగరం సహా పరిసర గ్రామాలపై బాంబుల వర్షం

ఇద్దరు చిన్నారులు సహా 16 మంది మృతి



2లో

# మెట్రో పెండింగ్ సమస్యలు

కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ

రైల్వే మంత్రితో భేటీకి ఏర్పాట్లు చేయాలని కిషన్ రెడ్డికి విజ్ఞప్తి

అధికారులు, పత్రాలతో సమావేశానికి హాజరవుతానని వెల్లడి

జూన్ 22, 23 తేదీల్లో ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్న ముఖ్యమంత్రి



హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ అంశాల పరిష్కారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. జూన్ 22, 23 తేదీల్లో తాను ఢిల్లీ పర్యటనలో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత పత్రాలతో వస్తానని, అధికారులతో కలిసి సమావేశానికి హాజరవుతానని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రధానంగా మెట్రో మొదటి దశకు సంబంధించిన ఐఆర్ఎఫ్‌సీ (ఐఆర్ఎఫ్‌సీ) నిధుల విడుదల,

- మిగతా 2వ పేజీలో



2లో

## 12 పత్రాలే అంతిమం కాదు

- రాష్ట్రంలో మొత్తం 3.38 కోట్ల ఓటర్లు కాగా, అందులో 37% ఓటర్ల వివరాల్లో వ్యత్యాసాలు
- వీరందరికీ నోటీసులిచ్చి విచారణకు పిలవనున్న ఈఆర్వోలు
- మేడ్చల్, రంగారెడ్డి,హైదరాబాద్ జిల్లాల్లో 43, 46, 58 శాతమే ఓటర్ల మ్యాపింగ్
- జులై 25లోగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించిన ఓటర్లకే ముసాయిదా జాబితాలో చోటు

## నిరాహార దీక్ష చేస్తా

- కాంగ్రెస్ ప్రభుత్వానికి కవిత వార్నింగ్
- సింగరేణి బాయిబాట కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లాలోని గనిని సందర్శించిన కవిత
- మెడికల్ అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్న 1200 మంది వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్
- ఉద్యోగాలు ఇవ్వకపోతే జులై 20 నుంచి నిరాహార దీక్షకు కూర్చుంటానని హెచ్చరిక



## ఏపీ, తెలంగాణకు భారీ వర్ష సూచన..

ఉరుములు, పిడుగులతో ముంచెత్తనున్న వానలు

తెలుగు రాష్ట్రాల్లో నేటి నుంచి చల్లబడనున్న వాతావరణం

రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన

హైదరాబాద్‌లో రాత్రి పూట మారనున్న వాతావరణం



## పంట కొనుగోలు నిర్ణయంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెనక్కి తగ్గాలని కేటీఆర్ డిమాండ్

ఆదిలాబాద్ / బోథ్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న పంట కొనుగోలు విధానంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్రంగా స్పందించారు. బోథ్ నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ సమావేశంలో మాట్లాడిన ఆయన, రైతుల పంటలు కొనబోమని తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండు వారాల క్రితం "చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం" అని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు మాట మార్చిందని ఆయన ఆరోపించారు. క్యాబినెట్ నిర్ణయంతో పంట కొనుగోళ్లపై పరిమితులు విధించడం రైతులకు నష్టం కలిగిస్తుందని అన్నారు. కేంద్రం నిర్ణయించిన కోటా మేరకే కొనుగోలు చేస్తామని చెప్పడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని కేటీఆర్ పేర్కొన్నారు. రైతులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, హక్కుల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ప్రజల్లోకి ఈ విషయాన్ని తీసుకెళ్లాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి గింజ కొనుగోలు చేశామని, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలతో రైతులకు మద్దతు ఇచ్చామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు ప్రశాంత్ రెడ్డి, జోగు రామన్న, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నీట్ అభ్యర్థులకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు



హైదరాబాద్ : నీట్ (NEET) పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం పునర్నిర్వహిస్తున్న ఈ కీలక పరీక్షలో విద్యార్థులు ఎలాంటి ఆందోళనలకు, ఒత్తిళ్లకు గురికాకుండా పూర్తి ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్ష రాయాలని ఆకాంక్షించారు. వైద్య విద్యలో ప్రవేశానికి ముఖ్యమైన ఈ పరీక్ష కోసం విద్యార్థులు ఎంతోకాలంగా కృషి చేశారని పేర్కొన్న ముఖ్యమంత్రి, తమ శ్రమ, పట్టుదలపై నమ్మకం ఉంచి అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నీట్ పరీక్షకు సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో సుమారు 208 పరీక్షా కేంద్రాల్లో దాదాపు 2.95 లక్షల మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్షా నిబంధనలను పాటిస్తూ ప్రశాంతమైన మనసుతో పరీక్ష రాయాలని సూచించారు. విద్యార్థులందరూ తమ లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# అనాధల కన్నీరు తుడిచే చేయి దేవుడిని పూజించే చేతికంటే పవిత్రమైనది!

## అనాధలకు చేసిన సహాయం.. దేవునికి చేసిన నిజమైన పూజ- డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్





వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో : కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో మానవునిలోనే మాధవుడు అనే నినాదంతో అనాధ పాఠశాల విద్యార్థులకు ఉదయం అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, సామాజికవేత్త, డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ అనాధలకి సేవ చేయడమే మా సేవ సమితి ప్రధాన లక్ష్యం అని అన్నారు. అనాధల కన్నీరు తుడిచే చేయి దేవుని పూజించే చేతికంటే పవిత్రమైందని అనాధలకు చేసిన సహాయమే దేవుడి కి చేసిన నిజమైన పూజా ని తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ ట్రెజరర్ ఖుషి అగర్వాల్, జాయింట్ సెక్రెటరీ మనోజ్ గుప్తా, ఎగ్జిక్యూటివ్ సభ్యులు సంజయ్, సతీష్ యాదవ్, సునీల్ తారాడే తదితర సభ్యులు పాల్గొన్నారు

# మీ దర్శకత్వంలో కుటుంబ కథ చిత్రాలకు ఒక ప్రత్యేక గుర్తింపు! మీ చిత్రాలను ప్రజలు కోరుకుంటున్నారు!



## నేటి సమాజానికి మీ కుటుంబ కథ చిత్రాలు ఎంతో అవసరం: ఎండి రహీం షరీఫ్

వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో : బంజారా హిల్స్ లో ఎస్. వి కృష్ణారెడ్డి నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందించిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ ఈ సందర్భంగా ఎస్వి కృష్ణారెడ్డి తో మాట్లాడుతూ మీరు దర్శకత్వం వహించిన కుటుంబ కథ చిత్రాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని, "హాస్యం" సెంటిమెంట్" మంచి సంగీతం కలబోసి మీరు తెరకెక్కించిన ఎన్నో సినిమాలు కుటుంబ సమేతంగా చూసి ఆనందించేవారు అని తెలిపారు. మీరు తీసిన "శుభలగ్నం" సినిమా అప్పట్లో ఒక సంచలనం అని డబ్బు కోసం భర్తను మరొకరికి అమ్మే భార్య కథతో తీసి కుటుంబ విలువలను చాటి చెబుతూ తెరకెక్కించిన ఆ సినిమా ఇప్పటికీ ప్రజల హృదయాల్లో ఉందని తెలిపారు. "ఆహ్వానం" చిత్రం కుటుంబంలో భార్యాభర్తల మధ్య ఉండే అనుబంధం మనస్పర్థలు వాటిని దాటుకొని ఎలా కలిసి ఉండాలని అంశంతో రూపొందిన చిత్రం ఇప్పటికీ ప్రజలు మర్చిపోరని తెలిపారు. "మావి చిగురు" చిత్రం ట్రయాంగిల్ లవ్ స్టోరీ గా కుటుంబ సెంటిమెంటుతో అశేష ప్రేక్ష ధారణ పొందిందని గుర్తు చేశారు. ఇలాంటి సినిమాలు మీ దర్శకత్వంలో మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు లేడు పాన్ ఇండియా సినిమాలతో గ్రాఫిక్స్ యుద్ధాల సినిమాలతో ప్రేక్షకులు విసిగిపోయారని మీరు త్వరలో దర్శకత్వం వహించి మీ సినిమాలు ప్రేక్షకుల ముందుకు రావాలని కోరుకున్నానని తెలిపారు ఎండి రహీం షరీఫ్

# ఐఫోన్ ధరలపై బాంబ్ పేల్చిన యాపిల్... త్వరలో ధరలు పెరుగుతాయన్న సీఈఓ

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగం వేగంగా పెరుగుతున్న కొద్దీ టెక్నాలజీ ప్రపంచంలో కొత్త మార్పులు కనిపిస్తున్నాయి. ఇప్పుడు ఆ ప్రభావం స్మార్ట్‌ఫోన్ ధరలపైనా పడే అవకాశం ఉందని యాపిల్ సీఈఓ టిమ్ కుక్ సంకేతాలు ఇచ్చారు. పెరుగుతున్న కంపోనెంట్ ఖర్చులు యాపిల్ హార్డ్‌వేర్ వ్యాపారంపై ఒత్తిడి పెంచుతున్నందున, ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్‌తో పాటు రాబోయే ఇతర ఉత్పత్తుల ధరలను యాపిల్ పెంచే అవకాశం ఉంది. ముఖ్యంగా మెమరీ చిప్స్, స్టోరేజ్ చిప్స్ ఖర్చులు పెరుగుతున్నాయని, దీనికి ఏఐ పరిశ్రమ నుంచి వస్తున్న భారీ డిమాండ్ ప్రధాన కారణమని యాపిల్ సీఈఓ టిమ్ కుక్ తెలిపారు. ది వాల్ స్ట్రీట్ జర్నల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో టిమ్ కుక్ మాట్లాడుతూ, పెరుగుతున్న కంపోనెంట్ ఖర్చులను వినియోగదారులపై మోపకుండా యాపిల్ ఇప్పటివరకు భరించేందుకు ప్రయత్నించిందన్నారు. అయితే ప్రస్తుతం పరిస్థితి అలాగే కొనసాగించడం కష్టంగా మారుతోందని ఆయన సూచించారు. టిమ్ కుక్ చెప్పిన వివరాల ప్రకారం, ఏఐ సర్వర్లు, డేటా సెంటర్లలో ఉపయోగించే అధునాతన మెమరీ, స్టోరేజ్ కంపోనెంట్లకు సరఫరాదారులు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్లెట్లు, పర్సనల్ కంప్యూటర్లు వంటి వినియోగదారుల ఎలక్ట్రానిక్ పరికరాలకు అవసరమైన సమానమైన కంపోనెంట్ల లభ్యత తగ్గుతోంది. వినియోగదారులను ధరల పెరుగుదల నుంచి రక్షించేందుకు యాపిల్ కృషి చేసిందని కుక్ చెప్పారు. కానీ ప్రస్తుత ఖర్చుల పరిస్థితుల్లో ధరల సవరణను తప్పించుకోవడం కష్టమవుతుందని కూడా పేర్కొన్నారు. ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వేగంగా విస్తరించడంతో అనేక టెక్నాలజీ కంపెనీలు డేటా సెంటర్లు, ఏఐ కంప్యూటింగ్ వ్యవస్థల్లో భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. దీని ఫలితంగా అధిక పనితీరు కలిగిన మెమరీ చిప్స్‌కు పరిశ్రమ అంతటా డిమాండ్ భారీగా పెరిగింది. ఈ మార్పు వల్ల ఐఫోన్లు, ఐప్యాడ్లు, మ్యాక్ పరికరాల్లో ఉపయోగించే కీలక కంపోనెంట్ల ధరలు పెరుగుతున్నాయని యాపిల్ భావిస్తోంది. అవసరమైతే అదనపు తయారీ సామర్థ్యాన్ని పెంచేందుకు తమ ఆర్థిక వనరులను ఉపయోగించేందుకు కూడా కంపెనీ సిద్ధంగా ఉందని కుక్ చెప్పారు. దీని వల్ల దీర్ఘకాలంలో సరఫరా పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉంది. ఐఫోన్ 17 సిరీస్ ధరలపై యాపిల్ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. అయినప్పటికీ టిమ్ కుక్ చేసిన వ్యాఖ్యలు చూస్తే, కంపోనెంట్ ఖర్చులు ఇలాగే అధికంగా కొనసాగితే భవిష్యత్ పరికరాల ధరలు పెరిగే అవకాశం ఉందని అర్థమవుతోంది. పరిశ్రమ విశ్లేషకులు కూడా పెరుగుతున్న హార్డ్‌వేర్ ఖర్చుల ప్రభావాన్ని ప్రస్తావిస్తున్నారు. రీసెర్చ్ సంస్థ టెక్‌ఇన్‌సైట్స్ అంచనా ప్రకారం, పెరిగిన కంపోనెంట్ ఖర్చులు ప్రీమియం స్మార్ట్‌ఫోన్ల తయారీ వ్యయాన్ని వందల డాలర్ల మేర పెంచవచ్చు. మరోవైపు మోర్గాన్ స్టాన్లీ విడుదల చేసిన అంచనాల ప్రకారం, కొన్ని మార్కెట్లలో ఈ ఏడాది స్మార్ట్‌ఫోన్లు, పీసీల ధరలు సుమారు 15 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. యాపిల్ ఈ ఏడాది చివర్లో తన తదుపరి తరం ఐఫోన్ లైనప్‌ను ఆవిష్కరించనున్నట్లు భావిస్తున్నారు. ముగింపుగా చెప్పాలంటే, ఏఐ రంగం అభివృద్ధి కొత్త అవకాశాలను తీసుకువస్తున్నప్పటికీ, అదే సమయంలో టెక్నాలజీ ఉత్పత్తుల తయారీ ఖర్చులను కూడా పెంచుతోంది. ఆ ప్రభావం



వినియోగదారులపై ఎంతవరకు పడుతుందో, ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ ధర నిర్ణయం ద్వారా త్వరలో స్పష్టమయ్యే అవకాశం ఉంది.

# హోర్మూజ్ మళ్లీ మూసివేత

షరతులు అమల్లోకి రాకపోవడంతో అందుకు ప్రతిస్పందనగా హోర్మూజ్ తక్షణమే మూసివేస్తున్నామని ఒక ప్రకటనలో తేల్చిచెప్పింది. లెబనాన్‌పై దురాక్రమణ ఇలాగే కొనసాగితే, తదుపరి చర్యలు తీసుకోక తప్పదని, అందుకు ప్రణాళికలు సైతం సిద్ధం చేశామని హెచ్చరించింది. ఇప్పటివరకు ఇజ్రాయెల్ దాడుల్లో మరణించినవారి సంఖ్య 4 వేలు దాటిందని లెబనాన్ ఆరోగ్య శాఖ ప్రకటించింది. స్విట్జర్లాండ్‌లోని బర్గెన్‌స్టాక్‌లో ఆదివారం సాంకేతిక స్థాయి చర్చలు ప్రారంభమవుతాయని కీలక మధ్యవర్తి అయిన పాకిస్తాన్ తెలిపింది. ఖతార్ సహా ఇతర భాగస్వామ్య దేశాలు కూడా ఈ చర్చల్లో పాల్గొంటాయని వెల్లడించింది. ఇరాన్ ప్రతినిధి బృందం స్విట్జర్లాండ్‌కు పయనమైనట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మధ్యవర్తుల సమక్షంలో అమెరికా, ఇరాన్‌ల మధ్య శుక్రవారం జరగాల్సిన చర్చలు లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడుల వల్ల వాయిదా పడిన సంగతి తెలిసిందే. అయితే, మధ్యంతర ఒప్పందానికి అమెరికా కట్టుబడి ఉందని తాము విశ్వసించేదాకా ఈ చర్చల్లో పెద్దగా పురోగతి ఉండకపోవచ్చని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బగాహీ సంకేతాలిచ్చారు. అవతలి పక్షం(అమెరికా) కూడా బాధ్యతలను నెరవేర్చాలని డిమాండ్ చేయడమే ఈ పర్యటన ఉద్దేశమని అన్నారు. అవగాహనా ఒప్పందంలోని కీలకమైన హామీలను నెరవేర్చిన తర్వాతే తుది ఒప్పందం కోసం చర్చలు ముందుకు సాగుతాయని తేల్చిచెప్పారు. ఒకవేళ నెరవేర్చకపోతే అప్పుడు మొత్తం అవగాహన ఒప్పందమే ప్రమాదంలో పడుతుందని ఇస్మాయిల్ బగాహీ అభిప్రాయపడ్డారు. స్విట్జర్లాండ్ చర్చల్లో తమ బృందం పాల్గొంటుందని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ శనివారం ధ్రువీకరించారు. తమ ప్రతినిధులు జేర్డ్ కేష్నర్, స్టీవ్ విట్కాఫ్ ఇప్పటికే స్విట్జర్లాండ్‌కు చేరుకున్నారని తెలిపారు.

# ఏపీ, తెలంగాణకు భారీ వర్ష సూచన..

తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఎప్పుడు ఎలా మారుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే రుతుపవనాలు ఎంట్రీ ఇచ్చినా, అక్కడక్కడ మాత్రమే వర్షాలు కురిశాయి.. అయితే, నేటి నుంచి వాతావరణం పూర్తిగా చల్లబడనుందని, ఇరు రాష్ట్రాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఏపీలోని ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలపై వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండబోతోంది. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, విశాఖపట్నం, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వానలు కురుస్తాయి. తెలంగాణలో నేడు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా సెంట్రల్, దక్షిణ తెలంగాణ జిల్లాలపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, మెదక్, సిద్దిపేట్, మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణ్ పేట్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, జనగాం, కామారెడ్డి జిల్లాల్లో సాయంత్రం నుండి అర్ధరాత్రి సమయంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్‌లో కూడా పగటిపూట ఎండ ఉన్నప్పటికీ.. రాత్రి సమయంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయి ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాలు పడే ముప్పు ఉందని వెదర్ రిపోర్ట్స్ చెబుతున్నాయి.

# ఒప్పందం ఉత్తదేనా?

జెరూసలేం: దక్షిణాసియాలో శాంతి సాధనే ధ్యేయశీగా అమెరికా--ఇరాన్‌ల మధ్య కుదిరిన అవగాహనా ఒప్పందానికి ఏ విలువా లేకుండాపోతోంది. ఇరుదేశాల అధ్యక్షులు స్వయంగా సంతకాలు చేసిన ఈ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఏమాత్రం లెక్కచేయడం లేదు. దాంతో తమకు సంబంధమే లేదన్నట్లుగా లెబనాన్‌పై భీకర దాడులకు దిగుతోంది. గురువారం అర్ధరాత్రి తర్వాత జరిగిన వైమానిక, డ్రోన్ దాడుల్లో 47 మంది మరణించగా, ఇజ్రాయెల్ సైన్యం శనివారం సైతం దాడుల పరంపర కొనసాగించింది. దక్షిణ లెబనాన్‌పై జరిగిన తాజా దాడుల్లో ఇద్దరు చిన్నారులు సహా కనీసం 16 మంది మృతి చెందినట్లు స్థానిక అధికారులు తెలిపారు. నబాతియే నగరంతోపాటు పరిసర గ్రామాలు బాంబుల మోతతో దద్దరిల్లాయి. పలు భవనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కనీసం ఏడుగురు వ్యక్తులు శిథిలాల కింద చిక్కుకున్నట్లు లెబనాన్ జాతీయ వార్తా సంస్థ తెలియజేసింది. స్థానికులు ప్రాణభయంతో సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నట్లు సమాచారం. ఇరాన్ అండదండలతో లెబనాన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న హెజ్‌బోల్లా మిలిటెంట్ గ్రూప్‌ను అంతం చేయడమే లక్ష్యమని ఇజ్రాయెల్ చెబుతోంది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని పునరుద్ధరించుకోవడానికి ఇజ్రాయెల్, హెజ్‌బోల్లా అంగీకరించినట్లు శుక్రవారం వార్తలొచ్చాయి. కానీ, అందులో నిజం లేదని శనివారం నాటి దాడులతో తేలిపోయింది.

# మోదీ మొండిఘటం

వాషింగ్టన్: ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ముందుకు సాగే మొండిఘటం మోదీ అంటూ ప్రధానిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసల వర్షం కురిపించారు. ఫ్రాన్స్‌లో జీ7 శిఖరాగ్ర సదస్సు వేళ ప్రధాని మోదీని పొగిడిన మూడ్రోజులకే మరోసారి మోదీని ట్రంప్ పొగడటం విశేషం. శనివారం యాక్సియస్ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మోదీ ప్రస్తావన వచ్చినప్పుడు ఆయనను ట్రంప్ కొనియాడారు. " మోదీ ఎంతో మంచి వ్యక్తి. అది నిజం. ఎన్నో అంశాల్లో మోదీ మెరుగ్గా ఉన్నారు. యుద్ధాలను దూరంగా ఉన్నారు. అది నిజంగా తెలివైన నిర్ణయం. ఆయనకు ఏకంగా 150 కోట్ల మంది జనం అండగా ఉన్నారు. ఇన్ని కోట్ల మంది మద్దతుతో బడానేతగా ఎదిగారు. వాస్తవానికి భారత్ అతిపెద్దది. మోదీ గొప్ప నాయకుడు. భారత్‌తో మేం పెద్ద మొత్తంతో వాణిజ్యకార్యకలాపాలు కొనసాగిస్తున్నాం. గతంలో భారత్ మాతో తక్కువ వ్యాపారం చేసేది. ఇప్పుడు మరింతగా, అత్యంత పారదర్శకంగా వాణిజ్యం జరుపుతున్నాం" అని అన్నారు. అధికారం, మధ్యవర్తిత్వం, దౌత్యం నెరిపే ఒడుపు, సత్ఫలితాలను సాధించే సత్తా ఉన్న ఇద్దరు గొప్ప నేతల పేర్లు చెప్పండి అని యాక్సియస్ సంస్థ ప్రతినిధి అడగ్గా.. "అధికారం, అవతలి దేశాన్ని ప్రభావితంచేసే శక్తియుక్తులు, తాము అనుకున్నది రాబట్టే సత్తా విషయంలో నాకు మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ నచ్చు తారు. వీళ్ల ఇద్దరి ఘనతను చాటేలా ఒక సినిమా తీయాలంటే మాత్రం అచ్చం వీళ్లలా వేషభాషలు, హావభావాలు పలికించే అద్భు త నటుడు హాలీవుడ్‌లో లేనేలేడు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. "మోదీ అంటే నాకెంతో గౌరవం. పైకి ఎంతో సౌమ్యంగా మాట్లాడే మోదీ నిజానికి ఎంతో ఘటికుడు. అనుకున్న ది సాధించేదిదాకా వదలరు. గతంలో ఆయ న గురించి నాకు అంతగా తెలియదు. తర్వా త తెల్సుకున్నా" అని అన్నారు. "భారత్‌ను దశాబ్దాలుగా గమనిస్తున్నా. అప్పట్లో భారత్ లో ప్రభుత్వాలు వెనువెంటనే మారిపోయేవి. ఆరు నెలలు, ఏడాదికే ప్రధాని మారిన సందర్భాలున్నాయి. ఇదంతా ఒక్కసారిగా మారిపోయింది.



## మూటపెల్లి హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్థిక చేయూత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 20

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మూటపెల్లి గ్రామంలో కొద్ది రోజుల క్రితం గుమ్ముల రాజన్న చనిపోగా వాళ్ళ కుటుంబ సభ్యులను మూటపెల్లి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు కలిసి పరామర్శించడం జరిగింది. అలాగే వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకొని కీ.శే రాజన్న భార్యకు 5000/- రూపాయలు అందజేయడం జరిగింది. భవిష్యత్తులో ఏదైనా ఆర్థిక పరంగా గాని ఆరోగ్యపరంగాని అవసరాలుంటే తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూటపెల్లి హెల్పింగ్ హాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.....



## ప్రగతిలో ఘనంగా ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 20జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని ప్రగతి పాఠశాల ప్రాంగణంలో శనివారం ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగా ఆసనాలు, వ్యాయామాలు చేశారు. ఈ కార్యక్రమంలో తాడాసనం, వజ్రాసనం, వృక్షాసనం, త్రికోణాసనం తదితర యోగా ఆసనాలతో పాటు పలు రకాల శారీరక వ్యాయామాలను నిర్వహించారు. యోగా శిక్షకుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఆసనాలను క్రమబద్ధంగా అభ్యసించి యోగా పట్ల తమ ఆసక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన సంపద అని అన్నారు. యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని పేర్కొన్నారు. నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందేశాన్ని ప్రతి ఇంటికీ చేర్చాలని పిలుపునిచ్చారు. చేద్దాం యోగా.. పొందుదాం ఆరోగ్యం అనే నినాదాన్ని పిల్లలచే అనిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## చదువుతోనే గుర్తింపు, గౌరవం....



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : పరిధిలోని సిద్ధిఖ్ నగర్ బస్తీలో నిర్వహించిన 'గో టు బస్తీ' కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఐత రమేష్ మాదిగ బస్తీవాసులకు విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అంబేడ్కర్ కల్పించిన 15 శాతం రిజర్వేషన్లలో తమ వాటా కింద 9 శాతం సాధించుకునేందుకు మంద కృష్ణ మాదిగ ముప్పై ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేశారని గుర్తుచేశారు. ఎంతో కష్టపడి సాధించుకున్న వర్గీకరణ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలంటే తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించాలని, చదువుతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నాయకులు సింగదాసరి నరేష్ మాదిగ, కోడిచెర్ల ప్రేమ్ మాదిగ, మస్కురి రాజేష్ మాదిగ, జగపతి అంజయ్య మాదిగ, రాము మాదిగ, బస్వరాజు మాదిగ, హనుమంత్ మాదిగ, దిలీప్ మాదిగ తదితరులు పాల్గొన్నారు



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ర్యాల రాజేందర్ యాదవ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 20 : సికింద్రాబాద్ డీసీసీ జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి మెట్టుగూడకు చెందిన కాంగ్రెస్ నాయకురాలు లక్ష్మి కుమారుడి విద్యాభ్యాసం కోసం ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తూ విద్యార్థి చదువుకు అవసరమైన సహకారం అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ర్యాల రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ పేద విద్యార్థుల ఉన్నత విద్యకు సహకరించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. భవిష్యత్తులో కూడా అవసరమైన వారికి తన వంతు సహాయం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాళ్లు పుష్పమ్మ, స్రవంతి, సుజాతతో పాటు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 20 జగిత్యాల జిల్లా రాయికల్ మండల తాట్లవాయి గ్రామంలో 33 లక్షల నిధులతో,భూపతి పూర్ గ్రామంలో 15 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.కళ్యాణ లక్ష్మీ షాది ముభారక్, సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణిరాయికల్ పట్టణశీ గుడేటి రెడ్డి సంఘం లో రాయికల్ పట్టణ, మండలానికి చెందిన 40 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 12 లక్షల 60 వేల రూపాయల విలువగల చెక్కులను,17 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన 17 లక్షల రూపాయలు విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెళ్ళి గంగారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, వైస్ చైర్మన్ రమాదేవి, నాయకులు రవీందర్ రావు, కోల శ్రీనివాస్, సురేందర్ నాయక్, కౌన్సిలర్ గంగాధర్, సర్పంచులు, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు నాయకులు, పాల్గొన్నారు.

# రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

### రాయికల్ మండలంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడారు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 20

కేంద్రం యూరియా ,డి ఏ పి, ఇతర ఫెర్టిలైజర్స్ సరఫరాలో ఫెర్టిలిజర్ షాప్ లకు యాప్ ద్వారా ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చిందని తెలంగాణ లో రంగారెడ్డి, మల్కాజ్ గిరిఆంధ్రా లో కాకినాడ కృష్ణ జిల్లాను పైలెట్ ప్రాజెక్ట్ గా సెలెక్ట్ చేసిందని అన్నారు. రాష్ట్ర రైతుల పక్షాన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. 11 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్రం ఇచ్చి ఉంటే నేడు యాప్ పెట్టే అవసరం రాష్ట్రానికి లేదు అన్నారు. రైతులకు ఎరువుల సరఫరాలో కేంద్రమే మొదట యాప్ లను ప్రవేశపెట్టింది అని రైతులు గమనించాలని అన్నారు. ఎంపీ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు అని అన్నారు. రాయికల్ మండలానికి హామ్ లో రోడ్లు మంజూరు అయ్యాయి. 2 కోట్ల 30 లక్షల ఈజీఎస్ రోడ్లు మంజూరు అయ్యాయి.. హామ్ స్కీమ్ లో ఉప్పు మడుగు లింగపూర్ ధవన్ పల్లె, జగిత్యాల కండ్లపల్లి కిష్టం పేట రోడ్డు, మూటపల్లి, కొత్త పేట డబల్ రోడ్డు, కొత్త పేట లింగాపూర్ వయా వడ్డెర కాలని, మూటపల్లి కొత్త పేట డబల్ రోడ్డు..లింగాపూర్ తాట్లవాయి డబల్ రోడ్డు మంజూరు అయ్యాయి. త్వరలో పనులు ప్రారంభం అవుతాయి..ఎల్3 లిస్ట్ లో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం లో బిల్లు మంజూరులో కొంత ఇబ్బంది ఉందని కొంత సమయం నిర్మాణాలు చేపట్టవద్దని అన్నారు. పెదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. ఇందిరమ్మ ఇళ్లు గొప్ప కార్యక్రమం. ఇప్పటికీ 175 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. 3500 ఇళ్లు జగిత్యాలకు మంజూరు అయ్యాయి. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన నిధులు ఇంకా మంజూరు కావడం లేదు..కళ్యాణ లక్ష్మీ చెక్కులు పేదల కు వరం సీఎం సహాయ నిధి చెక్కులుతో పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం అన్నారు. రైతులకు ఎరువులు సక్రమంగా అందించే ప్రయత్నం కోసమే యాప్ అని అన్నారు..యూరియా ను వ్యవసాయానికి కాకుండా పరిశ్రమల్లో వాడతారు అని, రైస్ మిల్లులో బాయిలర్ క్లీనింగ్ కోసం కూడా, పాల కేంద్రాల్లో సైతం యూరియా వాడతారు అని అన్నారు. యూరియా రైతులకు సక్రమంగా చేరడం కోసమే అని, కేంద్రం నుండి రావలసిన యూరియా కోటా రాకపోవడం కూడా యాప్ పెట్టడానికి కారణం అని అన్నారు. రైతులు అర్థం చేసుకోవాలని కోరారు.

# ఆర్పీఐ (ఏ) జిల్లా అధ్యక్షులుగా దూడం తిరుపతి

### నియామక పత్రం అందిస్తున్న రాష్ట్ర నాయకులు



వార్త మిర్రర్ మందమర్రి జూన్20:

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అథవాలె) మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా దూడం తిరుపతిని నియమించారు. శనివారం మందమర్రి పట్టణ మార్కెట్ ఏరియాలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగపిండి రమేష్ పార్టీ జిల్లా నూతన అధ్యక్షులుగా తిరుపతిని నియమిస్తు నియామక పత్రాన్ని అందచేసి మాట్లాడారు. జిల్లాలో పార్టీని పటిష్టం చేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు తిరుపతి మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేపడతానన్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ ను నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి చక్రపాణి, అనిల్కుమార్, ఎండి యాకుబ్, కన్నూరి కృష్ణ, పులిపాక శ్రీనివాస్, చింతల రాజు పాల్గోన్నారు.



## గృహప్రవేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 20

జగిత్యాల జిల్లా రాయికల్ మండలశీ కిష్టంపేట గ్రామంలో మహంకాళి గంగరాజు-రాజం ఇందిరమ్మ ఇళ్లు,ఉప్పు మడుగు గ్రామానికి చెందిన మెండే రజిత రాజు ,మెండే లావణ్య కీ,శే,మల్లేష్, మహితా పూర్ గ్రామానికి చెందిన బొమ్మెన నాగరాణి రమేష్ ల ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. వారి వెంట ఆత్మ చైర్మెన్ కాటిపెళ్ళి గంగారెడ్డి, సర్పంచులు ఆకుల అంజయ్య గౌడ్, రోజా నవీన్, తలారి రాజేష్, కోల శ్రీనివాస్, సర్పంచులు, గ్రామ మండల నాయకులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

## మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు -



వార్త మిర్రర్, మందమర్రి, జూన్ 20:

వర్షాకాలం దృష్ట్యా పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్త లు తీసుకోవాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు కోరారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వర్షాల సమయంలో అత్యవసర పరిస్థితులు మినహా ఇళ్ల బయటకు వెళ్లరాదన్నారు. లోతైన గుంతలు, కాలువలు, మురుగు ప్రవాహ ప్రాంతాలు, వరద ముంపు ప్రాంతాలకు దూరంగాఉండాల న్నారు. విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాలు విద్యుత్ సంబంధిత ప్రమాదకర ప్రాంతాల వద్దకు వెళ్లరాదన్నారు. దోమలు వ్యాప్తి నివారణ కొరకు గృహాల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవా లన్నారు.శిథిలావస్థలో ఉన్న గృహాలలో నివసిస్తున్న వారు ముందస్తుగా పురపాలక సంఘ కార్యాలయానికి, తహసీల్దార్ కార్యాలయంలో సమాచారం అందించాలని కోరారు.అత్యవసర సమయాల్లో సేవలందించేందుకు 1800-425-3611, 08736-293611 హెల్ప్ లైన్ నంబర్ల లో సంప్రదించాలని కోరారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.. ...ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 20 : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని తార్నాక డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరుద్ ఆధ్వర్యంలో లాలాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఆయన జన్మదినాన్ని ఆర్భాటాలకు దూరంగా, సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఆసుపత్రిలోని సాధారణ వార్డులతో పాటు ప్రసూతి వార్డులో చికిత్స పొందుతున్న రోగులను, వారి సహాయకులను పలకరించి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.రాహుల్ గాంధీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశ ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న పోరాటం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు అనిల్ కుమార్ (కోటి), మాచర్ల అరవింద్, సంపత్, చైతన్య, మహమ్మద్ అజీమ్, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## యోగతో ఆరోగ్యం

## -- సీనియర్ సివిల్ జడ్జి ముదిగొండ రాజు

కల్వకుర్తి, జూన్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి:- యోగ ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరక రుగ్మతలు కూడా తొలగిపోతాయని కల్వకుర్తి కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ముదిగొండ రాజు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్వకుర్తి కోర్టు ఆవరణలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో కలిసి ప్రాణాయామం సహా పలు యోగాసనాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగను దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగ వల్ల మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం లభిస్తాయని తెలిపారు.అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. మల్లేష్, సీనియర్ న్యాయవాది సి. కృష్ణయ్య, కోర్టు సూపరింటెండెంట్లు పార్వతమ్మ, సత్యం, న్యాయవాదులు శ్రీకాంత్, జంగయ్య, నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు

## మంజరి సంఘం అత్యవసర సమావేశంలో కీలక నిర్ణయాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 20 : కుల సంఘ ఎన్నికల నిర్వహణపై చర్చించేందుకు జూన్ 28న ఆదివారం ఉదయం 11 గంటలకు తార్నాకలోని సంఘ భవనంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించాలని శనివారం జరిగిన సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశానికి కులస్థులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని సంఘ అధ్యక్షుడు కాలేరు నరేందర్, ప్రధాన కార్యదర్శి కందారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరేందర్ కోరారు. అదేవిధంగా, ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా విద్యారంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి ప్రోత్సాహకంగా ఆగస్టు 15న ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నట్లు వారు తెలిపారు. విద్యకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం సంఘం లక్ష్యమని పేర్కొన్నారు. సమావేశానికి అధిక సంఖ్యలో కులస్థులు హాజరై విజయవంతం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.





## శంకర్‌పల్లి ఆదర్శ పాఠశాలలో యోగా దినోత్సవం



శంకర్‌పల్లి: జూన్ 20: వార్త మిర్రర్ శంకర్‌పల్లి పట్టణ పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శనివారం ప్రిన్సిపల్ శోభారాణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఆవరణలో యోగాసనాలు వేశారు. అనంతరం ప్రిన్సిపల్ శోభారాణి మాట్లాడుతూ.. యోగా చేసే విద్యార్థులు రేపటి ఆరోగ్యవంతమైన భారత పౌరులు అని తెలిపారు. యోగా వల్ల మనసు ప్రశాంతంగా, శరీరం దృఢంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శీతల బొడ్రాయి పునః ప్రతిష్ఠ కార్యక్రమానికి రామచందర్ రావుకి ఆహ్వానం



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్20 :- ఈనెల జూన్ 27వ తేదీ బాలాపూర్ లో జరిగే శీతల బొడ్రాయి పునః ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరు కావాలని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు ని బిజెపి రాష్ట్ర కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కలన్ శంకర్ రెడ్డి ఆహ్వానించారు దీనికి రాంచందర్ రావు తప్పకుండా వస్తాను అని చెప్పడం జరిగింది



## రైతు భరోసా, రైతు భీమా పై స్పష్టమైన చర్యలు తీసుకోవాలి.. సబితా రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి

జూన్20 :- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రాష్ట్ర ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయకపోవడం, సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచకపోవడం, రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడం, రైతు భీమా ప్రీమియం చెల్లింపుల్లో నిర్లక్ష్యం చూపడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతును రాజుగా నిలబెట్టే విధానాలు అమలు చేశారని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పరిస్థితిని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రైతాంగ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోళ్లు, ఎరువుల సరఫరా, రైతు భరోసా, రైతు భీమా అంశాలపై స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## చౌటుప్పల్ లో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు.. జీఓ నంబర్ 44 విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 20

చౌటుప్పల్ మండల కేంద్రంలోని న్యాయస్థాన (జూరిస్డిక్షన్) లో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం శనివారం రోజున ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీఓ నంబర్ 44ను విడుదల చేసినట్లు చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాడూరి పరమేష్ వెల్లడించారు. చౌటుప్పల్ కు అదనపు కోర్టు మంజూరు కావడం పట్ల స్థానిక న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ భవనంలో న్యాయవాదులందరూ ఒకరికొకరు స్వీట్లు పంచుకొని, ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ?ఈ సందర్భంగా అధ్యక్షులు తాడూరి పరమేష్ మాట్లాడుతూ అదనపు కోర్టు ఏర్పాటుతో కేసుల విచారణ మరింత వేగవంతం అవుతుందని, ప్రజలకు, న్యాయవాదులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ ?కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శి మక్కా నరసింహ, లైబ్రరీ సెక్రటరీ దేశగాని శ్రీశైలం, డైరెక్టర్లు నకరికంటి జ్యోతి, ఎండీ ఖయ్యూం పాషా, మాజీ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, బాల్యం వెంకట చలపతి, సీనియర్ న్యాయవాదులు భిక్షపతి, బడుగు శ్రీకాంత్, జక్కర్తి శేఖర్, చామట్ల జంగయ్య, భరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు..

# మూడేళ్లు దాటినా పూర్తికాని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం

### నిధుల కొరతతో మొరాయిస్తున్న కాంట్రాక్టర్
### జాతీయ రహదారి-65 బాధితులకు తప్పని తిప్పలు..
### దారిలోనే అనంత వాయువుల్లో కలుస్తున్న ప్రాణాలు
### మారిన ప్రభుత్వాలు.. మారని పేద ప్రజల తలరాతలు





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 20 చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే సంకల్పంతో చేపట్టిన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు పాలకుల నిర్లక్ష్యం, నిధుల కొరత కారణంగా నత్తనడకన సాగుతున్నాయి. పనులు ప్రారంభించి మూడేళ్లు గడుస్తున్నా నేటికీ భవనం అందుబాటులోకి రాకపోవడంతో స్థానిక ప్రజలతో పాటు, జాతీయ రహదారిపై ప్రమాదాల బారిన పడుతున్న క్షతగాత్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న అత్యవసర పరిస్థితి వచ్చినా మెరుగైన వైద్యం అందక హైదరాబాద్‌కు పరుగులు తీయాల్సి వస్తోంది.?భారీ బడ్జెట్.. కానీ పెండింగ్ బిల్లుల సెగ హైదరాబాద్ -- విజయవాడ 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఉన్న చౌటుప్పల్ పట్టణం చుట్టుపక్కల సంస్థాన్ నారాయణపురం, గట్టుప్పల్, భూధాన్ పోచంపల్లి, వలిగొండ, రామన్నపేట, చిట్యాల తదితర మండలాల పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలకు, నిత్యం జరిగే ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సాయం అందించేందుకు ఈ ఆసుపత్రి ఎంతో కీలకం. గత మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సిఫారసు మేరకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ 100 పడకల ఆసుపత్రిని మొదట రూ. 35.95 కోట్ల (దాదాపు రూ. 36 కోట్లు) అంచనా వ్యయంతో మంజూరు చేశారు. అయితే, వంద పడకల అత్యాధునిక భవనానికి ఈ నిధులు సరిపోవని భావించి ప్రభుత్వం మరో రూ. 14 కోట్లు అదనంగా మంజూరు చేయడంతో మొత్తం బడ్జెట్ రూ. 50 కోట్లకు చేరింది. 2023 ఏప్రిల్ 17వ తేదీన అప్పటి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, అప్పటి విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి లతో కలిసి ఎంతో వైభవంగా ఈ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కానీ శంకుస్థాపన జరిగి గత 17 ఏప్రిల్ కు మూడేళ్లు దాటినప్పటికి నేటికీ పనులు ముగింపునకు నోచుకోకపోవడం గమనార్హం.?మారిన ప్రభుత్వాలు.. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే!?ఆసుపత్రి శంకుస్థాపన అనంతరం రాష్ట్రంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారాయి. కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పోయి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయం సాధించారు. అయితే ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆసుపత్రి పరిస్థితి మాత్రం 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా తయారైంది. ప్రభుత్వం మారడం, నిధుల కొరత వల్ల బిల్లులు సకాలంలో రాకపోవడంతో కాంట్రాక్టర్ పనులను అత్యంత నిమ్మళంగా సాగదీస్తున్నారు. ప్రస్తుతం ఆసుపత్రి భవన నిర్మాణం దాదాపు 90 శాతం చివరి దశకు చేరినప్పటికీ, చుట్టూ ప్రహరీ గోడ, రోడ్డు నిర్మాణం, మట్టి కుప్పల తొలగింపు, పరిసరాల పరిశుభ్రత వంటి ఇతర పెండింగ్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. నిధులు విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్ పనులను నత్తనడకన సాగిస్తున్నారు. ప్రభాకర్ రెడ్డి లతో కలిసి ఎంతో వైభవంగా ఈ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కానీ శంకుస్థాపన జరిగి గత 17 ఏప్రిల్ కు మూడేళ్లు దాటినప్పటికి నేటికీ పనులు ముగింపునకు నోచుకోకపోవడం గమనార్హం.?మారిన ప్రభుత్వాలు.. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే! ?ఆసుపత్రి శంకుస్థాపన అనంతరం రాష్ట్రంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారాయి. కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పోయి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయం సాధించారు. అయితే ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆసుపత్రి పరిస్థితి మాత్రం 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా తయారైంది. ప్రభుత్వం మారడం, నిధుల కొరత వల్ల బిల్లులు సకాలంలో రాకపోవడంతో కాంట్రాక్టర్ పనులను అత్యంత నిమ్మళంగా సాగదీస్తున్నారు. ప్రస్తుతం ఆసుపత్రి భవన నిర్మాణం దాదాపు 90 శాతం చివరి దశకు చేరినప్పటికీ, చుట్టూ ప్రహరీ గోడ, రోడ్డు నిర్మాణం, మట్టి కుప్పల తొలగింపు, పరిసరాల పరిశుభ్రత వంటి ఇతర పెండింగ్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. నిధులు విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్ పనులను నత్తనడకన సాగిస్తున్నారు.?హైదరాబాద్‌కు పరుగులు.. మార్గమధ్యంలోనే ప్రాణాలనంతం! ?చౌటుప్పల్ పరిసర ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించేందుకు సరైన ప్రభుత్వ ఆసుపత్రి గానీ, నిపుణులైన డాక్టర్లు గానీ లేకపోవడంతో పేద రోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఏ చిన్న ఎమర్జెన్సీ వచ్చినా వేలాది రూపాయలు అప్పులు చేసి ప్రైవేట్ వాహనాల్లో హైదరాబాద్‌కు పరుగులు తీయాల్సి వస్తోంది. మరీ ముఖ్యంగా 65వ నెంబర్ జాతీయ రహదారిపై నిత్యం ఘోర రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయి. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులకు సకాలంలో ప్రాథమిక చికిత్స అందించేందుకు చౌటుప్పల్‌లో వసతులు లేవు. దీనివల్ల ఎంతోమంది విలువైన ప్రాణాలు మార్గమధ్యంలోనే గాల్లో కలిసిపోతున్నాయి. సకాలంలో వైద్యం అందక ఎందరో ప్రాణాలు కోల్పోతుంటే, వారిపై ఆధారపడిన కుటుంబాలు రోడ్డున పడి అనాథలుగా మారుతున్నాయి. కార్పొరేట్ వైద్యం అందించి. ప్రాణాలు కాపాడాలి!?ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ నిధులను తక్షణమే విడుదల చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మిగిలిన 10 శాతం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ఆసుపత్రిని ప్రారంభించాలని కోరుతున్నారు. కేవలం భవనాన్ని ప్రారంభించడమే కాకుండా, ప్రభుత్వం కొత్తగా రిక్రూట్ చేసుకుంటున్న వైద్యులను ఈ ఆసుపత్రిలో నియమించాలి. కార్పొరేట్ స్థాయిలో అన్ని రకాల వైద్య సేవలు, అధునాతన స్కానింగ్ సెంటర్లు, ఆపరేషన్ థియేటర్ల సౌకర్యం కల్పించి, నిపుణులైన డాక్టర్లను అందుబాటులో ఉంచాలని చౌటుప్పల్ డివిజన్ పరిసర ప్రాంత ప్రజలు ప్రభుత్వాన్ని బలంగా కోరుతున్నారు.

# రిజర్వేషన్ల వర్గీకరణను సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్సీల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి: ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ






వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 20

ముప్పై ఏళ్ల ఆకాంక్ష ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ నెరవేరిన నేపథ్యంలో, ప్రతి మాదిగ బిడ్డా విద్యా, ఉద్యోగాల్లో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన విద్యాసంస్థలు ప్రారంభమవుతున్న తరుణంలో, చదువుకు దూరమైన మాదిగ విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలలకు పంపేలా గ్రామాల్లో కుల పెద్దలతో సమావేశాలు నిర్వహించాలన్నారు. జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణలు, జిల్లా కేంద్రంలో రక్తదాన శిబిరాలు జయప్రదం చేయాలన్నారు. గతంలో వలిగొండ మండలం లింగరాజుపల్లిలో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్నందుకు హత్యకు గురైన ఎమ్మార్పీఎస్ నాయకుడు చాట్ల పాండు కేసులో సాక్షులకు రక్షణ కల్పించి, నిందితులకు శిక్ష పడేలా చూడాలని చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరగకుంటే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు బోయ లింగస్వామి, బొడ్డు శ్రావణ్ కుమార్, మంచాల మహేష్, పాముకుట్ల భాస్కర్, చాట్ల శివ,సాయి సందీప్, శ్రీను తదితరులు పాల్గొన్నారు..

# పర్మిషన్ లేకుండా నడుపుతున్న స్కూల్ లపై కఠిన చర్యలు తీసుకోవాలి..

### .....పల్లగొర్ల మోదీరాందేవ్

### పర్మిషన్ లేని చౌటుప్పల్ ట్రినిటీ విద్యాసంస్థ( పుస్తకాలు) సీజ్ చేసిన విద్యాధికారులు





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 20

చౌటుప్పల్ మండల కేంద్రంలోని విచ్చలవిడిగా పర్మిషన్ లేకుండా స్కూలు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలి బీసీ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. చౌటుప్పల్ టౌన్ లో ఉన్న ట్రినిటీ విద్యాసంస్థలు 1స్కూలుకు పరిమిషన్ ఉంటే 3 స్కూలు నడుపుతున్నారు పర్మిషన్ లేకుండా క్లాసులు నిర్వహిస్తున్నారు. ట్రినిటీ విద్యాసంస్థ యజమాన్యం విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నిస్తే నా ఎనక అధికారులు ఉన్నారు. పర్మిషన్ లేకుండా స్కూల్ నడుపుతున్నారు. ట్రినిటీ స్కూల్ యజమాన్యం ఫీజుల పేరుతో విద్యార్థుల రక్తం తాగుతున్నారు ఇదే విషయంపై డీఈవో కి బీసీ సంఘం నాయకులు విషయం తెలియజేస్తే ఎంఈఓ గురువయ్య వారి బృందాన్ని పంపి పర్మిషన్ లేని ట్రినిటీ స్కూల్ ను అందులో దొరికిన బుక్స్ ను సిజ్ చేశారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ మాట్లాడుతూ ప్రవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల రక్తం తాగుతున్నారు పర్మిషన్ లేకుండా విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారు. ప్రవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నామ్స్ ప్రకారం పర్మిషన్ లేకుండా, బిల్డింగ్ సేఫ్టీ సర్టిఫికెట్ లేకుండా శానిటైజర్ మరియు ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించకుండా ఇదేచ్ఛగా పుస్తకాలను ఫిట్నెస్ లేని బతుకు నడుతూ విద్యార్థుల జీవితాలతో ప్రవేట్ స్కూల్లు ఆటలాడుతున్నారు బుక్ ఫీజ్ అని బడి ఫీజు అని బస్సు ఫీజు అని ట్యూషన్ ఫీజ్ అని డొనేషన్ ఫీజ్ అని ప్రైవేట్ విద్యాసంస్థలు దోచుకుంటున్నారు. స్కూల్లో ఎలాంటివి అమ్మొద్దని గైడ్లైన్స్ ఉన్న అవి పెడచెవినపెట్టి కాయ కష్టం చేసి సంపాదించుకున్న పేదల సొమ్మును దోచుకుంటున్నారు 2005 ఫీజు నియంత్రం చట్ట అమలులో ఉన్న అవన్నీ పట్టించుకోకుండా విద్యార్థుల రక్తం తాగుతున్నారు. అలాంటి ప్రైవేట్ విద్యాసంస్థలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నియమించి ప్రభుత్వ స్కూల్లో మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు తీసుకొచ్చి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మనీల్, ఎడ్ల మహాలింగం, నిరంజన్ గౌడ్ , మల్లయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

